మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

సోమవారం 8 ఏప్రిల్ 2024 పేజీలు 8

# ధర్మాన్ని ముందు తరాలకు అందిస్తున్న మీరందరూ ధన్యులు

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి





**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** ధర్మాన్ని ముందు తరాలకు అందిస్తున్న మీరందరూ ధన్యులు అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శ్రీ వైష్ణవ వైఖానస బ్రహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో పాలమూరు జిల్లా కేంద్రంలోని, తెలంగాణ చౌరస్తా వద్ద గల శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో తెలుగు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ చేసి ఆయన మాట్లాడుతూ, సమాజ శ్రేయస్సు కొరకు మీరు చేస్తున్న యాగాలు, యజ్ఞాలు, సత్కార్యాలు లోకకల్యాణం కోసమేనని, సమాజ హితం కోరి చేసే ఎలాంటి పుణ్య కార్యమైనా మనకు, సమాజానికి మేలు చేస్తాయని ఆయన చెప్పారు. ఈ సందర్భంగా వేద పాఠశాల ఏర్పాటు కు సహకరిస్తానని, స్థలం కూడా ఇచ్చేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. భవిష్యత్తు లో ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా అందించేందుకు సిద్ధంగా ఉన్నానని ఆయన స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే ని ఘనంగా సన్మానించి, వేద పండితుల చేత వేద ఆశీర్వాదము అందించారు . ఈ కార్యక్రమంలో భాగ్య నగర అర్చక సంఘం అధ్యక్షులు శ్రీనివాసాచార్యులు, మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ ఆచార్య, రమణమూర్తి, మణి ఆనంద్ కుమార్, ముఖ్య సలహాదారులు నర్సింహా చార్యులు, అర్చక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లాలో ఎన్నడూ లేని విధంగా ఎండలు, వడగాల్పులు

## - జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** జిల్లాలో ఎన్నడూ లేని విధంగా ఎండలు వడగాల్పులు విస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. అత్యవసర పనులు ఉంటే తప్ప మధ్యాహ్నం 12 నుండి 4 గంటల వరకు బయట తిరగవద్దని, క్రమం తప్పకుండా మంచినీరు తాగుతూ ఉండాలని తెలిపారు. ముఖ్యంగా పిల్లలు, వృద్ధులు ఎండల్లో బయటికి వెళ్లవద్దని తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అత్యవసర పరిస్థితిలో బయటికి వెళ్ళిన గొడుగులు, తలపై టోపీ ధరించాలి. ఒ.ఆర్.ఎస్ తాగాలని వడదెబ్బ తగిలినట్లు ఏ మాత్రం అనుమానం వచ్చిన వెంటనే ఒ ఆర్.ఎస్ నీళ్ళు తాగుతూ వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రతి ఆశా, అంగన్వాడీ కార్యకర్తల వద్ద ఒ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచడం జరిగిందని, ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వడదెబ్బకు అవసరమైన మందులు అందుబాటులో ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొబ్బరి నీళు ,, కలిగిర పళ్ళు, మోసంబి పళ్ళు వంటివి తరచుగా తీసుకోవాలని సూచించారు. రాబోయే రోజుల్లో వడగాల్పులు తీవ్రత అధికమయ్యే సూచనలు ఉన్నట్లు వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసినందున జిల్లా ప్రజలు వడదెబ్బ సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# భారతదేశం సుభిక్షంగా ఉండాలంటే

## మరోసారి భాజపా రావాలి..పాలమూరు

## - ఎంపీ అభ్యర్థి డీకే అరుణ



**నర్వ మేజర్ న్యూస్:** ఈ పదేళ్ల భారతీయ జనతా పార్టీ పాలనలో భారతదేశం ఎంతో అభివృద్ధి చెందిందని అదేవిధంగా రానున్న కాలంలో మన దేశం సుభిక్షంగా ఉండాలంటే మరోసారి నరేంద్ర మోడీ నే ముచ్చటగా మూడవసారి మళ్లీ ప్రధానమంత్రి కావాలని భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్నగర్ పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణ అన్నారు.నేడు నారాయణపేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాదిరెడ్డి జలంధర్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన మండల స్థాయి బూత్ కమిటీల కార్యవర్గ సభ్యుల సమావేశం నిర్వహించారు.నర్వ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ముఖ్యఅతిథి పాలమూరు పార్లమెంటు భాజపా అభ్యర్థి డీకే అరుణమ్మ హాజరయ్యారు.ఈ సందర్భంగా డీకే అరుణమ్మ మాట్లాడుతూ రాష్ట్రంలో తోడుదొంగలా ఉన్న రేవంత్ కెసిఆర్ లో మోడీ వద్దకు వెళ్లి చేయి చాపనిదే వీళ్ళ పబ్బం గడవదు అన్నారు. నోటికొచ్చిన మాటలతో చేతకాని ఉచిత పథకాల హామీలు ఇచ్చి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీ లు అమలు చేసి చూపించాలన్నారు.అదేవిధంగా రెండు లక్షల రైతు రుణమాఫీ చేస్తానన్నావు ఏమైంది అవి చేయడం చేతగాక రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిందని ఏడుస్తూ ప్రజలను మభ్యపెడుతున్నావని ప్రశ్నించారు. నరేంద్ర మోడీ పాలనలో ఆర్టికల్ 370 సి 20 సదస్సును త్రిపుల్ తలాకులను రద్దు చేసిన ఘనత నరేంద్ర మోడీ దే అన్నారు.అదేవిధంగా చట్టసభల్లో మహిళలకు అధిక రిజర్వేషన్ల అమలు రాష్ట్రాలకు రోడ్ల సౌకర్యంతో పాటు అన్ని దేశాల కంటే మన భారతదేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశలో తీసుకెళ్తున్న ఘనుడు నరేంద్ర మోడీ అన్నారు.జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయదుందుభి మోగించడం ఖాయమన్నారు.రాబోయే 2029 అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ పాగా వేయడం ఖాయమన్నారు.కార్యకర్తలు బూత్ కమిటీ సభ్యులు గత పది సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి ఇంటింటి ప్రచారం చేసి అవగాహన కల్పించాలని డీకే అరుణమ్మ కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.కొండయ్య,నాగురావ్ నామాజీ,మహిళా మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యురాలు పేట లలితమ్మ,బిజెపి జిల్లా అధ్యక్షులు పగడాకుల శ్రీనివాసులు,నర్వ మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి,నర్వ మాజీ సర్పంచ్ పెద్దింటి సంధ్య ఆంజనేయులు,కుర్వ సత్యం,పిఆర్వో గోపాల్,ఎమ్మార్పీఎస్ ఎంఎస్ఎఫ్ నాయకులు గుడిసె వెంకటయ్య,బిజెపి సీనియర్ నాయకులు బ్రహ్మానందరెడ్డి,పేట వెంకటరెడ్డి, పరశురాం రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# సింగారం స్టేజ్ దగ్గర రోడ్డు ప్రమాదం... ముగ్గురికి గాయాలు

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** పేట మండలం సింగారం స్టేజి సమీపంలోని భీమండి కాలనీ దగ్గర ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక కుటుంబానికి చెందిన ముగ్గురు గాయపడ్డారు. నారాయణపేట నుంచి ద్విచక్ర వాహనంపై ఉట్కూరు మండలం పెద్ద జట్రం గ్రామానికి వెళు తున్న ముగ్గురు కుటుంబ సభ్యుల వాహనాన్ని ఎదురుగా వస్తున్న కారు ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ముగ్గురు గాయపడ్డారు. అందులో ఇద్దరు మహిళలు ఉన్నారు. కారు డ్రైవర్ అతివేగమే ఈ ప్రమాదమని అక్కడ వారు పేర్కొంటున్నారు. గాయపడిన పెద్ద జట్రం వారిని జిల్లా ఆస్పత్రికి తరలించారు.పూర్తి స్థాయి వివరాలు తెలియ రావాల్సి ఉంది.







## మాదిగలను మోసం చేసిన పార్టీ బిజెపి

**పార్లమెంటులో వర్గీకరణ బిల్లు పెడతాము అని మోసం చేసిన బిజెపి**

**బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మాదిగల మహిళలను బట్ట లు విప్పి ఊరేగిస్తున్నారు**

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ఎం సి నందు**



**గద్వాల మేజర్ న్యూస్ :** మాల్లురవి గెలుపును ఆపాలని ఎం.ఆర్.పి.ఎస్ మరియు బీజేపీ రెండు కసిలిసి పోటీ చేసిన మల్లు రవి గెలుపును ఆపలేరు. నాగర్ కర్నూల్ పార్లమెం ట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున డాక్టర్ మల్లురవి పోటీ చేస్తున్నారు ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా పని చెయ్యాలి అలాగే ప్రతి ఓటరు కాంగ్రెస్ పార్టీ మల్లు రవి కే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. మల్లురవి గెలుపును ఆపాలని ఎం ఆర్ పి ఎస్ మరియు మతతత్వ పార్టి ఐనా బిజెపి పార్టీలు ఎన్ని కుట్రలు చేసిన మల్లు గెలుపును ఆపలేరు. అంబేద్కర్ చెప్పారు కదా ఏమని నాకు కులం ముఖ్యమా లేక దేశం ముఖ్య మా అంటే అంబేద్కర్ నాకు నా దేశమే ముఖ్యం అన్నాడు ఆ తరువాతే దీనిని బట్టి మాదిగ నాయకులకు బిజెపి నాయకులకు ఏమి అర్థమయింది. కులం పునాదుల మీద రాజకీయాన్ని నిర్మించలేము అన్న మాటె నిజమైంది దీని బట్టిచూస్తే, నా మాదిగ సోదరులారా గతంలో బీజేపీ పార్టీ అధికా రంలోకి వస్తే 100 రోజుల్లోనె పార్లమెంటులో వర్గీకరణ బిల్లు పెడతాము అని చెప్పి నేటికీ 10 సంవత్సరాలు కావస్తోంది బిజెపి అధికారంలో ఉండి. ఐనా ఇంతవరకు ఆ వర్గీ కరణ బిల్లు మాటే ఎత్తలేదు కానీ మాదిగలను పెద్ద ఎత్తున మోసం చేసిన పార్టీ ఏదైనా ఉంది అంటే ఈ దేశంలో అది బిజెపి పార్టీ అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి యం.సి నందు చెప్పడం జరి గింది. బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాతే మాదిగలపై దాడులు పెరిగినాయి బిజెపి అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో మాదిగల మహిళలను బట్ట లు విప్పి ఉరెగిస్తున్నారు. మరికొన్ని విషయాలు మాదిగలను మురికి కాలు వల్లో బట్టలు విప్పి నిల్చోబె డుతున్నారు అలాగే ఎస్సీ ఎస్టీ నాయకులు ఉన్నతమైన అధి కారంలో ఉన్న వారిని గౌరవించరు. దేశ ప్రధాని మోదీ కూర్చుంటే రాష్ట్రపతి నిల్చొని నమస్కారం పెడుతుంది ఇంతకంటే నిదర్శనం మాదిగలకు ఏమి కావాలి. ఇలాంటి బిజెపి పార్టీకి మాదిగలను ఎలా మద్దతు ఇవ్వమన్నాడో మంద కృష్ణ మాదిగ ఇంత వరకు మాదిగలకు అర్థం కావడం లేదు ఐనా బిజెపి పార్టీకి 400 ఎంపీ స్థానాలు వస్తె భారత రాజ్యాం గాన్ని మారుస్తాం అని బిజెపి నాయకులు సవాల్ కొడుతున్నారు. ఐనా బీజేపీకే మాదిగలు మద్దతు ఇస్తే రాబోయే రోజు ల్లో మాదిగలు రిజర్వేషన్లు కొల్పోవడం జరుగుతుంది. మాదిగలు బీజేపీకి మద్దతు ఇవ్వకుండగా కాంగ్రెస్ పార్టీ మల్లు రవి నీ భారీ మెజార్టీతో గెలిపించుకుందాం. చివరిగా ఒకే ఒక మాట రాజ్యాంగాన్ని మారుస్థే రిజర్వే షన్లు పోతాయి అలాంటప్పు డు ఎస్సీ వర్గీకరణ ఎలా చేస్తారో కొంచం ఆలోచన చెయ్యండి నా మాదిగ సోదరులారా ఇప్పటికీ మించింది లేదు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మల్లురవి ని అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందాం.

## పార్లమెంటు ఎన్నికల జడ్చర్ల అసెంబ్లీ అబ్జర్వర్‌గా షబ్బీర్ అలీ



మహబూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా జడ్చర్ల అసెంబ్లీ అబ్జర్వర్ గా టీపీసీసీ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు షబ్బీర్ అలీ ని నియమిస్తూ జాతీయ మైనారిటీ చైర్మన్ ఇమ్రాన్ ప్రతాప్ గర్హి ఉత్తర్వులు జారీ చేశారు. పార్లమెంట్ ఎన్నికల సమీపిస్తున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కార్యాచరణ వేగవంతం చేసింది. అందులో బాగంగా వివిధ విభాగాల్లో ఇంచార్జి లను నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఈ క్రమంలో మహబూబ్నగర్ పార్లమెంట్ స్థానానికి సంబంధించిన జడ్చర్ల అసెంబ్లీ అబ్జర్వర్ గా షబ్బీర్ అలీ ని నియమితులైనారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ తనకు అవకాశం ఇచ్చిన జాతీయ కాంగ్రెస్ నాయకత్వానికి రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వంశీ చంద్ రెడ్డి గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు.

## బాలానగర్ యూత్ కాంగ్రెస్ మండల కమిటీ పై అసహ్యం వేస్తుంది...!

**- ఉమ్మడి బాలానగర్ యువజన కాంగ్రెస్ కమిటీ పనితీరుపై రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి అసంతృప్తి...**



**బాలానగర్ మేజర్ న్యూస్ :** బాలనగర్ మండల యూత్ కాంగ్రెస్ కమిటీపై అసహ్యం చేస్తుందని పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో రాజాపూర్ మండలం సమీపంలోని షాక్ గార్డెన్లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో యువజన కాంగ్రెస్ నాయకులు తక్కువగా హాజరు కావడం తనకు ఆశ్చర్యాన్ని కలిగించిందని, యువజన కాంగ్రెస్ పనితీరు మార్చుకోవాల్సిన అవసరం ఉందని యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేన రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను ప్రజల వద్దకు తీసుకెళ్లి ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించాలని సూచించారు. అంతేకాకుండా ఉమ్మడి మండలాల్లో ప్రతి గ్రామంలో యువజన కాంగ్రెస్ కమిటీలు ఉన్నాయని కేవలం పదుల సంఖ్యలో మాత్రమే నాయకులు హాజరు కావడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. జడ్చర్ల నియోజకవర్గం గురించి రాష్ట్ర ఎమ్మెల్యేలు గొప్పగా చెప్పుకుంటారని, ఇక్కడ చూస్తే పూర్తిగా భిన్నంగా ఉందని అన్నారు. ముఖ్యంగా యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు కమిటీ అధ్యక్షులు తమ పద్ధతిని మార్చుకుని ప్రజల్లోకి వెళ్లాలని పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలపై ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. నెక్స్ట్ మీటింగ్లో ఇలాంటి ఘటనలు పునరావతం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ యువజన కమిటీలపై మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఉందని లేకుంటే పార్టీ తీసుకునే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని శివసేనారెడ్డి గుర్తు చేశారు.

## కీ.శే.తుమ్మల అరుణమ్మ జ్ఞాపకార్థంతో పారిశుద్య కార్మికులకు సన్మాన కార్యక్రమం



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలో ఆదివారం పారిశుద్య కార్మికులకు ఘనంగా సన్మానించిన,కౌకుంట్ల మండలానికి చెందిన కీబీ శేబీతుమ్మల అరుణమ్మ జ్ఞాపకార్థంతో, అమే భర్త కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుమ్మల నరసింహారెడ్డి. పారిశుద్ధ్య కార్మికుల సేవలు వేల కట్టలేమని,వారు లేనిదే ప్రజారోగ్యం లేదని, కోవిడ్ సమయంలో ప్రాణాలను కూడా లెక్క చేయకుండా విధులు నిర్వర్తించిన తీరు మరువలేనిదని, పారిశుద్ధ్య కార్మికుల స్వచ్ఛత కార్యక్రమాలతో అందరి ఆరోగ్యానికి ఎంతగానో మేలు జరుగుతుందని, పారిశుద్ధ్య కార్మికులు అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నరసింహారెడ్డి ,కౌకుంట్ల మండల పారిశుద్ధ్య కార్మికులకు, శాలువాతో ఘనంగా సన్మానించి, వారికి బట్టలు పంపిణీ చేశారు. తుమ్మల నరసింహారెడ్డికి, పారిశుద్ధ్య కార్మికులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రభు,మాజీ ఎంపీటీసీ ఆంజనేయులు , యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నరేష్, ఉపాధ్యక్షులు కావాలి మహేష్, వై పుల్లారావు, భాగ్యమ్మ , శ్రీనివాస్ రెడ్డి , విష్ణువర్ధన్ రెడ్డి, వడ్ల సూరి, మన్నెపు రెడ్డి, పి.కృష్ణయ్య, మంగలి నర్సింహులు, జయాన్న , కొండన్న ,తదితరులు పాల్గొన్నారు.

## పాలమూరు పార్లమెంట్ బిజెపి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలి

**- తెలంగాణ సోషల్ మీడియా కన్వీనర్ సుమిరన్ కొమ్మరాజు**



మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ : గద్వాల్ జిల్లా జనరల్ సెక్రెటరీ స్నిగ్ధరెడ్డి మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని కాళికాంబ ఫంక్షన్ హాల్లో ఆదివారం మహబూబ్నగర్ పార్లమెంటు కన్వీనర్ పతంగే విశాల్ అధ్యక్షతన జరిగిన మహబూబ్నగర్ పార్లమెంట్ బిజెపి సోషల్ మీడియా సమావేశానికి ముఖ్య అతిథిగా తెలంగాణ బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ సుమీరన్ కొమ్మరాజు, గద్వాల జిల్లా జనరల్ సెక్రెటరీ డీకే స్నిగ్ధ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమీరన్ సోషల్ వాలంటీర్లను ఉద్దేశించి మాట్లాడుతూ పాలమూరు పార్లమెంటు బిజెపి అభ్యర్థి అరుణమ్మ గెలుపుకు సోషల్ మీడియా మద్యమాల్లో విరివిరిగా ప్రచారం చేసి గెలుపు కు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వారియర్స్ కు దిశా నిర్దేశం చేశారు. డీకే స్నిగ్ధ రెడ్డి మాట్లాడుతూ, మహబూబ్నగర్ పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణ గెలుపులో సోషల్ మీడియా కీలక పాత్ర వహించాలని ప్రతి ఒక్కరికి సమాచారం సోషల్ మీడియా ద్వారా అందేలా కృషి చేయాలని కోరారు. మోదీ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని అందరి దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో మహబూబ్నగర్ జిల్లా కన్వీనర్ రాజగోపాల్ రెడ్డి, స్టేట్ డేటా సెల్ జెయింట్ కన్వీనర్ బుట్ట అశ్విన్ జాంద్ర, స్టేట్ బీజేవైఎం రాష్ట్ర కోఆర్డినేటర్ క్రాంతి, పాలమూరు అసెంబ్లీ కన్వీనర్ కిరణ్ కుమార్, మహబూబ్నగర్ పార్లమెంటు నియోజకవర్గం అసెంబ్లీ కన్వీనర్లు, కోకన్వీనర్లు, మండల కన్వీనర్లు, సోషల్ మీడియా వాలంటీర్లు హాజరయ్యారు.

# మానవత్వం మంట కలిసిన వేళ...

**- మరణించిన మనిషికి స్మశాన వాటిక దారే కరువాయే**

**- మనిషికి మనిషి సహాయం చేసుకునే ఈ సమాజంలో శవానికి దారి ఇవ్వని**

**- మానవత్వం లేని మనుషులు....**

**- స్మశానానికి తీసుకువెళ్లే అంతిమయాత్రలో మానవత్వం కోల్పోయి ప్రవర్తించిన ఇరుగుపొరుగువారు**



నర్వ మేజర్ న్యూస్: నర్వ మండల పరిధిలోని కాల్వల గ్రామంలో అమానవీయ ఘటన చోటుచేసుకుంది. కల్వల గ్రామ నివాసి అయిన వడ్డే నర్సింలు అలియాస్ బంగోలి 60 అనే వ్యక్తి అనారోగ్యంతో శనివారం హైదరాబాదులో మరణించారు. మరణించిన వ్యక్తికి భార్య నర్సమ్మ, ఇద్దరు కుమారులు ఉన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు ఆ మృతదేహాన్ని హైదరాబాద్ నుండి సొంత గ్రామమైన కల్వాల గ్రామానికి తీసుకురావడం జరిగింది. ఆదివారం రోజు మృతదేహానికి అంత్యక్రియలు జరపడానికై కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు సంబంధికులు స్మశాన వాటికలో పూడ్చడానికి అంతిమయాత్రగా వడ్డే నరసింహులు మృతదేహాన్ని తీసుకు వెళ్తున్న క్రమంలో కల్వాల గ్రామంలోని వడ్డే నరసింహులు ఇల్లు ఇరువైపులా ఉన్న వ్యక్తులు ఈ మరణించిన వ్యక్తిని స్మశాన వాటికకు తీసుకు వెళ్లకుండా



అనుమతించకపోవడం తీసుకు వెళ్లే దారి ఇది కాదని వాదించారు. గ్రామస్తులు గ్రామ పెద్దలు శవానికి దారి ఇవ్వాలని చెప్పిన వినకుండా వాదన పెరిగి ఘర్షణ వాతావరణం నెలకొనడంతో హుటాహుటిన పోలీసులు కల్వాల గ్రామానికి చేరుకుని ఇరు వర్గాల మధ్యన ఘర్షణను సద్దుమణిగించే ప్రయత్నం చేశారు. అయినా మొండిగా ప్రవర్తిస్తూ ఉత్తరం వైపు రోడ్డున ఉన్న హనుమన్న,ఈటెలయ్య ,అడ్డగించారు. అదేవిధంగా దక్షిణం దిశన ఉన్న మల్లెపల్లి తిమ్మప్ప,జమదగ్ని,కోడి హనుమంతు,కుర్వ హనుమంతు,పూజారి చిన్న కిష్టన్న,బాధెప్ప లు మొరటుగా ప్రవర్తించడంతో రంగంలోకి దిగిన నర్వ ఎస్సై సి.హెచ్ కురుమయ్య ఇరువర్గాల మధ్యల ఘర్షణను సర్దుమనిగించి మీ గ్రామంలో చనిపోయిన వ్యక్తికి స్మశాన వాటికకు వెళ్లడానికి దారి మళ్ళీ వేయడం ఎంత అమానవీయమైన సంఘటనండి ఇది గ్రామంలో మీరు తల్లి పిల్లల్లా ఉండే వాతావరణంలో పెట్టుకోవాలని ఇలాంటి ఘర్షణలకు చోటు ఇవ్వరాదని ఇరు వర్గాల వారికి నచ్చజెప్పారు. అనంతరం వడ్డే నరసింహులు మృతదేహాన్ని స్మశాన వాటికకు అంతిమయాత్రగా తీసుకువెళ్లి అంత్యక్రియలు చేయడం జరిగిందని తెలియజేశారు. ఇలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు ప్రజలకు అవగాహన కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## ఆర్థిక సాయం అందజేత



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని గాంధీనగర్ కు చెందిన సద్దాం హుస్సేన్ అనే(మిర్చి బండి నడిపే) యువకుడు ప్రమాదవశాత్తు కింద పడడంతో కాలికి, తలకు గాయమై అమ్మ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న మిత్ర ఫౌండేషన్ సభ్యులు బాధితుని వద్దకు వెళ్లి పరామర్శించి ఐదువేల ఆర్థిక సాయం అందజేశారు, ఈ సందర్భంగా అధ్యక్షుడు కుడుములు చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేద ప్రజలకు ఏ ఆపద వచ్చిన ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## దేవరకద్ర మున్సిపాలిటీ అధ్యక్షులు గా ఆది హనుమంత్ రెడ్డి మరియు ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఇనాయత్ అలీ నియామకం





**దేవరకద్ర ( కౌకుంట్ల )మేజర్ న్యూస్:** దేవరకద్ర మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఆది హనుమంత్ రెడ్డిని మరియు ఉపాధ్యక్షులుగా సయ్యద్ ఇనాయత్ అలిని నియమించినట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు స్థానిక దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆది హనుమంత్ రెడ్డి మరియు ఇనాయత్ అలీ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని, పార్టీ తమపై నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను విధిగా నిర్వహిస్తామని వారు తెలిపారు. తమను అధ్యక్షుడిగా మరియు ఉపాధ్యక్షుడిగా నియమించినందుకు దేవరకద్ర ఎమ్మెల్యే జీ మధుసూదన్ రెడ్డికి ఆది హనుమంత్ రెడ్డి మరియు ఇనాయత్ అలీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## సమాజంలో వాసవి క్లబ్ సేవలు అమోఘం.... అట్టహాసంగా గోల్డెన్ స్టార్ క్లబ్ ప్రమాణ స్వీకార కార్యక్రమం...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ద్వారా చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలు సమాజంలోని అన్ని వర్గాలను ఆకట్టుకోవడం అమోఘమని వాసవి క్లబ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరు రమేష్ బాబు, వాసవి క్లబ్ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ కల్మిచర్ల రమేష్ లు అన్నారు. శనివారం రాత్రి హైదరాబాద్ లోని ఎన్ విలేజ్ హోటల్లో వాసవి క్లబ్ గోల్డెన్ స్టార్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం అట్టహాసంగా నిర్వహించారు, అధ్యక్షునిగా వీరభద్రరావు, కార్యదర్శిగా రవీందర్, కోశాధికారిగా ఆనంద కుమారులు, ప్రమాణ స్వీకారం చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గోల్డెన్ స్టార్ క్లబ్ ద్వారా2017 నుండి అనేక సామాజిక సేవా కార్యక్రమాలు రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో నిర్వహించడం అభినందనీయమన్నారు, రాబోయే రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని వారు పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో జూలూరు రఘు, గవర్నర్ సూరిశెట్టి నరసింహ గుప్త, తదితరులు ఉన్నారు.

## పల్లెలలో ఎలక్షన్ పోలింగ్ కేంద్రాల ను పరిశీలించిన ఎంపీడీవో



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** అమ్రాబాద్ గ్రామ పంచాయతీ లోని హాబిటేషన్ కొల్లం పెంట,కొమ్మన్ పెంట, ఎల్మపల్లి, చింతలోని పల్లి, ఇదులబావీలో పోలింగ్ కేంద్రాల పరిశీలనా, శానిటేషన్, ఎలాక్ట్రిసన్, టాయిలెట్స్, పర్నిచర్ సదుపాయాలు కల్పించేంటకు, ప్రత్యేక ఏర్పాట్లుకు కావాల్సిన అవసరలు, త్రాగు నీరు సదుపాయాలు ఎన్నికలకు కావాల్సిన ఏర్పాట్లు రంపూ, విల్ చేర్ కూడా ఏర్పాట్లు చేయాలని ఆదివారం రోజు పర్యవేటన చేసి ఎంపిడివో మోహన్ లాల్ తెలిజేయజేశారు, ఎంపిడివో మోహన్ లాల్, రుక్మంగదా, పంచాయతి సెక్రటరీ మల్లేష్,వీర స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

# వడదెబ్బ గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి - డాక్టర్ శివకుమార్

**- ఉపాధి హామీ పథకం కూలీలకు, గ్రామీణ ప్రజలకు**
**- ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ**





**లింగాల మేజర్ న్యూస్ :** ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్నందున ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని వడదెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉంటూ తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని లింగాల ప్రభుత్వ వైద్య అధికారి డాక్టర్ శివకుమార్ ప్రజలకు సూచించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీల దగ్గరికి ఆశ కార్యకర్తలు వెళ్లి ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేసి ఆ పౌడర్ ను త్రాగునీటి లో కలుపు సేవించాలని సూచించారు. అదేవిధంగా ఇంటింటికి వెళ్లి వృద్ధులు, చిన్నారులు,మహిళలకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను పంపిణీ చేస్తున్నారు. ఈసందర్భంగా లింగాల పిహెచ్ సి వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ వడదెబ్బ తగలకుండా తీసుకోవాల్సి జాగ్రత్తలు వడదెబ్బ లక్షణాల గూర్చి వివరించారు. ఎక్కువ సమయం ఎండలో ఉండరాదని అన్నారు. తప్పనిసరి పరిస్థితిలో ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే తలపైన రక్షణకై తెల్లటి గుడ్డ గానీ టోపీ గానీ ధరించాలని సూచించారు. ఉపాధి కూలీలు ఎండలు తీవ్ర రూపం దాల్చాక ముందే పనులు ముగించు కోవాలన్నారు. వ్యవసాయదారులు ఉదయం 10 గంటల వరకు మాత్రమే వ్యవసాయ పనులు చేసుకుని మరల సాయంత్రం నాలుగు గంటల తర్వాత వ్యవసాయ పనులకు వెళ్లాలని సూచించారు. వడదెబ్బకు గురికాకుండా ఎక్కువగా చల్లని పానీయాలు నిమ్మరసం, కొబ్బరినీళ్లు, మజ్జిగ వంటి ద్రావణాన్ని తీసుకోవాలని దాంతోపాటు ఆసుపత్రిలో లభించే ఓఆర్ఎస్ ద్రావణాన్ని నీటిలో కలుపుకొని సాధ్యమైనన్ని ఎక్కువసార్లు సేవించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు, ఉపాధి పనులు చేసే కూలీలకు ఆశ కార్యకర్తలు ఓఆర్ఎస్ పాకెట్లను పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఓ ఆర్ ఎస్ (ఓరల్ రీడీహైడ్రేషన్ సొల్యూషన్) తో డిహైడ్రేషన్ దూరమవుతుందన్నారు. అనేక పోషకాలు ఉండే ఓఆర్ఎస్ ద్రవం తాగితే అనారోగ్యం పాలైన రోగికి వెంటనే తగిన శక్తినిస్తాయని అన్నారు. శరీరంలో కోల్పోయిన ద్రవ(తేమ) శాతాన్ని తిరిగి నింపడానికి ఓఆర్ఎస్ అద్భుతమైన సాధనమని అన్నారు. తీవ్రమైన డిహైబ్రిడేషన్ నుండి కాపాడే అద్భుతమైన సంజీవని ఓ ఆర్ ఎస్ ద్రవాన్ని అవసరానికి మించి వాడకుండా తగిన మోతాదులో వాడే విధంగా ప్రజలకు ఆశా కార్యకర్తలు అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. శరీరంలో 75 శాతం ద్రవం ఉంటుందని వివిధ రూపాలలో శరీరం నుండి బయటకు వెళ్ళిపోతుందని కాబట్టి నీటి స్థాయి తగ్గడం వల్ల మనిషి బలహీనపడి ప్రాణాపాయ స్థితి ఏర్పడే ప్రమాదం ఉందని కాబట్టి నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలన్నారు. ఒక లీటర్ నీటిలో ఓఆర్ఎస్ పాకెట్ కలిపి తాగడం వల్ల శరీరానికి నీటినందించి శక్తిని పుంజుకునే విధంగా చేస్తుందన్నారు. వడదెబ్బకు గురైన వ్యక్తిని వెంటనే చల్లని ప్రదేశానికి తరలించి సరైన గాలి వెలుతురు తగిలే విధంగా చర్యలు తీసుకొని తదుపరి ఆసుపత్రికి తరలించాలని అన్నారు. తీవ్రమైన అలసట, చమట పట్టడం, అతి దాహం, గుండె వేగంగా కొట్టుకోవడం, తల తిరగడం వంటివి వడదెబ్బ లక్షణాలని వివరించారు. ఒకేసారి తీవ్రమైన జ్వరం, వికారం, వాంతులు కావడం, విపరీతమైన చెమటలు పట్టడం, చర్మం పొడిగా మారడం, కడుపులో తిప్పినట్లుగా ఉండడం కూడా జరుగుతుందన్నారు. రెండు మూడు సార్లు విరోచనాలకు వెళ్లడం వల్ల నాడీ వ్యవస్థ బలహీన పడడం రక్తపోటు తగ్గడం వల్ల దాహమేసి నాలుక పిడిచకట్టుకున్నట్లు అవడం శరీరానికి వలసిన నీరు తగినంత లభించక హృదయం, మూత్రపిండాలు మొదలగు సున్నితమైన అవయవాలు తమ తమ పనులు నిర్వర్తించక పోవుట వలన మనిషి చనిపోయే ప్రమాదం ఉందన్నారు. పిల్లలు, వృద్ధులు వడదెబ్బ బారినపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తగుజాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

## నల్లమల లో ఎగసి పడుతున్న మంటలు అర్ధరాత్రి హుటాహుటిన వచ్చిన ఫారెస్ట్ అధికారి ఐఎఫ్ఎస్సి రోహిత్



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** ఈరోజు నల్లమల్ల అటవీ ప్రాంతంలో మన్ననూర్ వెస్ట్ బీట్ తాళ్లచెల్క,గుండం ఏరియాలో అకస్మాత్తుగా సంభవించిన మంటలము ఆర్పుటకు అటవీశాఖ సిబ్బంది నానా విధాలుగా ప్రయత్నిస్తున్నారు , అందులో భాగంగానే ఈ రోజు అర్ధరాత్రి డిస్ట్రిక్ట్ ఫారెస్ట్ ఆఫీసర్ శ్రీ రోహిత్ రెడ్డి %×ఖీూ% నాగర్ కర్నూల్ గారు ఇట్టి సమాచారం అందిన వెంటనే అటవీశాఖ అధికారులు శ్రీ ఆదిత్య ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ అమ్రబాద్,శ్రీ ఈశ్వర్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ మన్ననూర్ అలాగే బీట్ ఆఫీసర్స్ మధు, హన్మంతు, కార్తీక్ మరియు బేస్ క్యాంప్ సిబ్బంది . కిక్ రెస్పాన్స్ టీం తో కలిసి అర్ధరాత్రి వరకు మంటలను ఆర్పడానికి అన్ని విధాలుగా ప్రయత్నించి చివరకు మంటలను అదుపు చేయడం జరిగింది . ఇలాంటి భయంకరమైన మంటల వలన అడివిలో ఉండే మూగజీవులు, సరి సృపాలు, కీటకాలు మొదలైన జీవులకి చాలా విధాలుగా హాని జరుగుతుందని వివరించారు,కావున దయచేసి అడవిప్రాంతానికి ఆనుకొని ఉన్న గ్రామ ప్రజలు అడవిలో మంటలు పెట్టకుండా మూగ జీవులను కాపాడి అలాగే ఎవరైనా మంటలు పెట్టడానికి ప్రయత్నిస్తే వారి సమాచారం అటవీ శాఖ అధికారులకి తెలియజేయగలరని కోరారు.

## ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించాలి



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** సిపిఐ ,సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలపై ఆదివారంజిల్లా కేంద్రంలో ని సింగిల్ విండో కార్యాలయం సమావేశ మందిరంలో సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బాల నరసింహ పాల్గొని ప్రసంగించారు దేశంలో గత పది సంవత్సరాల నుంచి అధికారంలో ఉన్న బిజెపి ఏనాడు కూడా పేద ప్రజల అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోకుండా ఆర్ఎస్ఎస్ మనువాద ఎజెండను అమలు చేస్తూ దేశంలో కుల మత ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొడుతూ పబ్బం గడుపుతున్నది మణిపూర్ మారణ హోమంపై ఇప్పటివరకు స్పందించని నరేంద్ర మోడీ ప్రభుత్వ సంస్థలను నడపడానికి చేతకాక ప్రైవేటు వ్యక్తులైనటువంటి అంబానీ ఆదానీలకు ఒక్కొక్కటిగా అప్పచెప్తూ, స్వాతంత్ర కాలం నుండి నేటి వరకు నిర్మించుకున్నటువంటి ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ పాలనకు దాసోహమైన నరేంద్ర మోడీ ఇప్పటికే దేశాన్ని అన్ని విధాలుగా నాశనం చేశారని ఆయన పేర్కొన్నారు ఇప్పుడు మళ్లీ మూడోసారి కూడా అధికారంలోకి నేనే వస్తానని ప్రగల్భాలు పలుకుతూ ఆయనకు వ్యతిరేకంగా ఉన్నటువంటి పార్టీలను ,ఈ.డి ,సిబిఐ ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థలను ఉపయోగించుకొని ప్రతిపక్ష పార్టీల నాయకులపై దాడులు చేస్తూ ఆ దాడులకు గురైన వ్యక్తులు బిజెపిలో చేరితే వారిపై దాడులు ఆపేసి చేరని వ్యక్తులను జైలుకు పంపుతున్నటువంటి వాస్తవాలను మనం చూస్తూనే ఉన్నాం అని ఆయన అన్నారు, కిల్లె గోపాల్ మాట్లాడుతూ ఎవరైనా ఎలక్షన్ టైం లో చేసిన అభివృద్ధి చెప్పుకొని ఓట్లు అడుగుతారు కానీ నరేంద్ర మోడీ మాత్రం వ్యక్తిగత విషయాలైనటువంటి కులం, మతాన్ని అడ్డుపెట్టుకొని దేవుళ్ళ పేరు చెబుతూ ఓట్లు అడగడం నేడు మనం చూస్తూనే ఉన్నాము 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మారుస్తామని బహిరంగంగానే బిజెపి నేతలు చెప్పటం చాలా విడ్డూరం, ఇలాంటి మతోన్మాద, ప్రజా వ్యతిరేక బిజెపి పార్టీని తిరిగి అధికారంలోకి రాకుండా ప్రజాస్వామ్యవాదులు మేధావులు ప్రగతిశీల పార్టీలు ఏకమై మళ్ళీ నరేంద్ర మోడీ అధికారంలోకి రాకుండా అడ్డుకోవాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హెచ్ ఆనంద్ జి, కే.కేశవులు గౌడ్, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు, ఆర్ శ్రీను, అంజనేయులు,ఈర్ల చంద్రమౌళి, కృష్ణాజి, లక్ష్మీపతి, శివశంకర్, బుల్లెద్దుల శ్రీను, వి రవీందర్ ,రామయ్యా , అశోక్, ప్రేమ్ కుమార్ , కాశన్న,సిపిఐ ,సిపిఎం జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని కాపాడేందుకు బహుజనులు ఏకమవ్వాలి రచయిత దొండి లక్ష్మీ నారాయణ



**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి ,మేజర్ న్యూస్ :** ఉన్నత కులాల వాళ్లు రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నిస్తున్నారని, రాజ్యాంగాన్ని బహుజనులు కాపాడాలని, బహుజనులు భారత రాజ్యాంగాన్ని కాపాడే శక్తుల వైపు నిలవాలని రచయిత దొండి లక్ష్మీ నారాయణ అన్నారు. 'భారత రాజ్యాంగం ఒక విశ్లేషణ' అనే పుస్తకాన్ని పూలే అంబేద్కర్ అధ్యయన వేదిక, సమతా కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లాకేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో జై భీమ్ దీక్ష వ్యవస్థాపక అధ్యక్షులు వంకేశ్వరం నిరంజన్ ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన సామ్యవాదం ఇప్పటికీ నెరవేరలేదని న్యాయం చేయాలంటే ఆర్థిక అసమానతలు లేని సమాజాన్ని నిర్మించాలని అప్పుడే సామ్యవాదానికి అర్థం చేకూరుతుందని అన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకోకపోతే దళిత బహుజనులు హక్కులు కోల్పోతారని బానిసత్వంలోకి నెట్టబడతారని అన్నారు. కార్యక్రమంలో కవి గుడిపల్లి నిరంజన్, వార్డెన్ చెన్నయ్య, పెద్దన్న, డిటియు జిల్లా కన్వీనర్ కొంగరి జానయ్య, చంద్ర సిద్ధార్థ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నిజమైన కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్తున్నారు...

**ఓటరు మ్యాపింగ్ చేసినందుకు గాను నేరెళ్లపల్లి రాజు తదితరులకు సన్మానాలు...**



**బాలానగర్ మేజర్ న్యూస్ :** పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బాలానగర్ మండలంలోని అత్యధికంగా ఓటింగ్ మ్యాపింగ్ చేసినందుకు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులను ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి లు అభినందించి సన్మానించారు. బాలనగర్ మండల పరిధిలోని నేరెళ్లపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరళ్లపల్లి సుధాకర్ గౌడ్ ఆధ్వర్యంలో రాజు అనే కార్యకర్త ఇంటింటికి తిరిగి 900 ఓటర్లను కలుసుకొని మ్యాపింగ్ చేసి ప్రజలకు అవగాహన కల్పించారని వంశీ చంద్ రెడ్డి తెలిపారు. వీరిని మిగతా కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు ఆదర్శంగా తీసుకుని ఓటర్లను కలుసుకోవాలని సూచించారు. ఇంత తక్కువ సమయంలో ప్రజలను కలుసుకొని అవగాహన కల్పించడం నిజంగా అభినందనీయమని వారు కొనియాడారు.

## పార్లమెంట్ ఎన్నికల అసెంబ్లీ కాంగ్రెస్ పరిశీలకుడిగా మహ్మద్ అక్బర్



**పాలమూరు మేజర్ న్యూస్ :** రానున్న పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ మైనార్టీ విభాగం మహబూబ్నగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిశీలకుడిగా జిల్లా కేంద్రానికి చెందిన మహ్మద్ అక్బర్ నియమితులయ్యారు. ఈ మేరకు అలిండియా కాంగ్రెస్ మైనార్టీ విభాగం వైస్ చైర్మన్, తెలంగాణ ఇన్చార్జ్ ఫర్హాన్ అజ్మి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. మహ్మద్ అక్బర్ కాంగ్రెస్ పార్టీలో ఎన్ ఆర్ ఐ విభాగంలో చురుగ్గా పనిచేస్తున్నారు. ప్రస్తుతం ఆయన డీసీసీ ఓవర్సీస్ (సౌదీ అరెబియా) కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారు. మహ్మద్ అక్బర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో మహబూబ్నగర్ అసెంబ్లీ పరిశీలకుడిగా నియామకం చేసిన ఆలిండియా కాంగ్రెస్ కమిటీ మైనార్టీ విభాగం చైర్మన్ ఇమ్రాన్ ప్రతాపురి, వైస్ చైర్మన్ ఫర్హాన్ అజ్మితోపాటు రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, టీపీసీసీ అధికార ప్రతినిధి జహీర్ అక్తర్. రాష్ట్ర, జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని అన్నారు.

## గుండెపోటుతో యువకుడు మృతి





**మిడ్జిల్ మెజర్ న్యూస్ :** గుండెపోటుతో యువకుడు మరణించిన ఘటన ఆదివారం మండల పరిధిలోని వాడియల గ్రామంలో చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గోస్కే శివ 26 ఎలక్ట్రిషన్ లో పనిచేస్తూ హైదరాబాదులో నివాసం ఉంటున్నాడు ఉగాది పండుగ సందర్భంగా సొంత గ్రామానికి వచ్చాడు ఆదివారం అందాల మధ్యాహ్నం మూడు గంటల సమయంలో ఛాతీలో నొప్పి వస్తుందని స్నేహితులకు తెలపడంతో హుటాహుటిన జడ్చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా శివ అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్లు చెప్పడంతో స్నేహితులు మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు గొస్కే శివ భౌతికకాయం వద్ద కుటుంబ సభ్యులు రోధిస్తున్న దృశ్యం అందరిని కంటతడి పెట్టించింది.

## రైతుల కోసం స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తాం...

- నా గెలుపు బాధ్యత మీరే తీసుకోవాలి...
- పనిచేసే కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటాం...
- జడ్చర్ల నియోజకవర్గంలో 30 వేల మెజార్టీ అందిస్తే ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి మంచి ప్రమోషన్ ఇప్పిస్తా...!
- బాలానగర్, రాజాపూర్ మండలాల నుంచి పదివేల మెజార్టీ రావాలి...
- ఉమ్మడి మండల కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎంపీ అభ్యర్థి వంశీచందర్ రెడ్డి...
- కార్యకర్తలు బాగుంటేనే.. నేను బాగుంటాను...
- ఎంపీ ఎన్నికలలో వంశీ చంద్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం...
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి...



**బాలానగర్, మేజర్ న్యూస్ :** ఎన్నికలతో పాటు పార్టీ కోసం పని చేసే కార్యకర్తలను గుండెల్లో పెట్టుకుంటామని పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థిగా తన గెలుపును కార్యకర్తలందరూ బాధ్యతగా తీసుకొని ఉమ్మడి బాలానగర్, రాజాపూర్ మండలాల నుంచి పదివేల మెజారిటీ తీసుకుని వచ్చే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని కాంగ్రెస్ పార్టీ మహబూబ్ నగర్ పార్లమెంట్ అభ్యర్థి, సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచంద్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఈ మేరకు ఉమ్మడి బాలానగర్ రాజాపూర్ మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని రాజాపూర్ మండల సమీపంలోని షాక్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి తదితరులతో కలిసి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానుల మద్దతు వల్ల తనకు ఎంపీ టికెట్ రావడం జరిగిందని తెలిపారు. నా గెలుపు బాధ్యత మీరే తీసుకోవాలని, 10 వేల మెజార్టీ వస్తుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. కష్టపడ్డా నాయకుల ఋణం తీర్చుకుంటానని.. మీరు కోరిన ప్రతి పని చేయిస్తానని తెలిపారు. జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి నియోజకవర్గ వ్యాప్తంగా 30 వేల మెజారిటీ తెస్తే మంచి ప్రమోషన్ ఇప్పిస్తానన్నారు. బాలానగర్ మండల పరిధిలోని నేరేళ్లపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రాజు 900 ఇండ్లకు వెళ్లి , పార్టీ సిద్ధాంతాలను ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రజల దగ్గరకు తీసుకెళ్లడం జరిగిందని అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా రాజుకు సన్మానం చేయించారు. 4080 కిలో మీటర్లు రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారని రైతులకు స్వామినాథన్ కమిటీ సిపర్సును అమలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కనీస మద్దతు ధర చట్టం తీసుకొస్తుందని, ఉపాధి హామీ కూలీలకు 200 రూపాయల నుండి 400 రూపాయాలు పెంచుతామన్నారు.

- కార్యకర్తలు బాగుంటేనే.. నేను బాగుంటాను...
- ఎంపీ ఎన్నికల్లో వంశీచంద్ రెడ్డినీ భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం...
- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి...



తాను జడ్చర్ల ఎమ్మెల్యేగా గెలిచిన తరువాత అవినీతి, భూ కబ్జాలు ఇసుక మాఫియా తగ్గి ప్రజలందరూ స్వేచ్ఛ ఉన్నారని కార్యకర్తలు బాగుంటేనే తాను బాగుంటానని జడ్చర్ల నియోజకవర్గంలో విద్యా వైద్యానికి మొదటి ప్రాధాన్యతను ఇస్తున్నానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గం లో బెల్ట్ షాపులలో మద్యం బంద్ చేయించానని, ఇంకా చేయిస్తున్నారని మహిళలకు ఇచ్చిన హామీ ప్రకారం నడుచుకుంటానని తెలిపారు. రాజపూర్ మండల పరిధిలోని మల్లేపల్లి గ్రామానికి చెందిన సేవకుల జ్ఞానానంద్, చైనా నుండి ఇక్కడికి డెడ్ బాడీ ని తెప్పించమన్నారు. మండలాల్లోని గ్రామాలకు సీసీ రోడ్డు, ప్రతి గ్రామంలో నీళ్లు, బీఆర్ఎస్ వాళ్ళు సన్యాసులు, మీ అసమర్థత వల్ల జగన్ కు నీళ్లు అమ్ముకున్నారని ఆరోపించారు. బాలానగర్ నుండి మోతి ఘనపూర్ వరకు రోడ్డు వేయిస్తానని, పాత ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లాగా కొబ్బరి కాయ కొట్టేటోని కాదని పేర్కొన్నారు. మిడ్జిల్ మండలంలో రోడ్డు వేయిస్తానని, ఐదేళ్లలో డబల్ రోడ్ వేయిస్తానని, ఇందుకు తాను కంకణం కట్టుకొని ఉన్నట్లు తెలిపారు. పాత ఎమ్మెల్యే చేయలేని పనులను చేస్తున్నానని, జడ్చర్ల కు బైపాస్ రోడ్ వస్తదని, సెక్రటరిలో కనిపించకుంటే జడ్చర్ల లో ఉంటానని అన్నారు. తనకు వేరే వ్యాపారం లేదని, ఐదేళ్లలో జడ్చర్లను బాగా అభివృద్ధి చేస్తానన్నారు. బిజీ షెడ్యూల్ వల్ల ప్రతి కార్యక్రమానికి తాను ఫోన్ చేసి పిలవలేక పోతున్నానని నేను ఫోన్ చేయాలంటే వారు ఇంటి వాళ్ళు కాదన్నారు. రాబోయే ఎంపీ ఎన్నికలలో జడ్చర్ల నియోజకవర్గం నుండి వంశీచంద్ రెడ్డికి 50,000 మెజార్టీతో గెలిపిస్తామని తెలిపారు. అనంతరం బాలనగర్ రాజాపూర్ మండలాలకు చెందిన ఎన్నికల సమన్వయకర్తలను ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనా రెడ్డి, రాజాపూర్, బాలానగర్ మండలాల అధ్యక్షులు కృష్ణయ్య, శంకర్ నాయక్, తిరుపతి, ఆది రమణ రెడ్డి, వెంకట్ రెడ్డి, మహిళా కాంగ్రెస్, ఓబీసీ, ఎస్సీ సెల్, ఎస్టీ సెల్ అన్నీ గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన సంఘాల నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో న్యాయ విజ్ఞాన సదస్సు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా న్యాయ సేవ సంస్థ, లీగల్ సర్వీసెస్ సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నారాయణపేటలోని గవర్నమెంట్ హాస్పిటల్లో ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంగా సీనియర్ సివిల్ జడ్జి మరియు సెక్రటరీ జి. శ్రీనివాస్ న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెబుతుంటారు. ఎందుకంటే మెరుగైన జీవితం కోసం ఆరోగ్యంగా ఉండడం తప్పనిసరి అన్నారు. ప్రపంచ ఆరోగ్య దినోత్సవాన్ని ప్రతి ఏడాది ఏప్రిల్ 7న జరుపుకొంటారు. 1948న ఏర్పాటైన ప్రపంచ ఆరోగ్య సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఏటా ప్రపంచ ఆరోగ్య దినోత్సవం నిర్వహిస్తున్నారు. ప్రజలు మెరుగైన ఆరోగ్యంతో జీవించాలనేది ఈ రోజు ముఖ్య ఉద్దేశం. అయితే, నిత్యం పనుల్లో బిజీగా గడిపేస్తున్న ప్రజలు తమ ఆరోగ్యాన్ని విస్మరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈరోజుల్లో మారుతున్న జీవనశైలి, మానసిక ఒత్తిడి, బిజీ బిజీ ఉన్న జీవితంలో ఆహారపు అలవాట్ల కారణంగా చాలా మంది ఆరోగ్యంపై శ్రద్ధ వహించలేకపోతున్నారు. దీంతో చాలా మంది అనారోగ్యాల బారిన పడుతున్నారు. ఆరోగ్యంగా ఉండేందుకు ఈ ఐదు అలవాట్లు చేసుకుంటే చాలు. మెరుగైన ఆరోగ్యం కోసం ఈ ఐదు అలవాట్లతో ఆరోగ్యంగా ఉండండి. పౌష్టికాహారం, వేళకు భోజనం విటమిన్లు, ఫైబర్, యాంటి ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉండే కూరగాయలు తీసుకోండి. దీనివల్ల దీర్ఘకాలిక వ్యాధులు దరి చేరవు. పండ్లు ఎక్కువగా తినడం వల్ల మీ శరీరం చక్కగా, సరిసమానంగా ఉంటుంది. తీపి, ఉప్పు ఎక్కువగా ఉండే ఆహారం జోలికి వెళ్లొద్దు. అలాగే, సోడా ఎక్కువగా ఉండే పానీయాలు తాగొద్దు. నిత్యం నీళ్లు తాగండి. రోజూ క్రమం తప్పకుండా నీళు తాగడం ఆరోగ్యానికి చాలామంచిది. ఈ అలవాటు వల్ల బరువు తగ్గుతుంది. శరీరంలో ఉండే హానికర విషతుల్య పదార్థాలను బయటకు పంపేస్తుంది. డిహైడ్రేషన్ నుంచి రక్షిస్తుంది. జీర్ణక్రియ, రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. మిమ్మల్ని ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంచుతుంది. వ్యాయామం చేయండి నిత్యం వ్యాయామం చేయడం వల్ల చురుగ్గా ఉంటారు. మధుమేహం, క్యాన్సర్, గుండె జబ్బులు దరిచేరవు. వ్యాయామం చేసేందుకు సమయం లేనట్లయితే మీ ఇల్లు లేదా ఆఫీసుల్లో లిఫ్ట్‌కు బదులు మెట్లు ఉపయోగించండి. తగిన నిద్ర అవసరం రాత్రివేళ్లలో నిద్రపోవడం ఆరోగ్యానికి చాలామంచిది. మారుతున్న జీవన విధానంలో చాలామంది రాత్రిళ్లు ఎక్కువ సేపు మేల్కొని, తక్కువ నిద్రపోతున్నారు. మీరు ఆరోగ్యంగా ఉండాలంటే తప్పకుండా 7 నుంచి 8 గంటలు సేపు నిద్రపోవాలి. తగిన నిద్రలేకపోతే ఊబకాయం, గుండె నొప్పి, రక్తపోటు, మధుమేహం సమస్యలు వస్తాయి. ఒత్తిడి దూరం చేసుకోండి. ఇటీవల ప్రతి ఒక్కరినీ వేదిస్తున్న మరో అతి పెద్ద సమస్య ఒత్తిడి దీనివల్ల మనసు ప్రశాంతత కోల్పోవడమే కాదు, ఆరోగ్యం కూడా అదుపుతప్పుతుంది. మీరు అతిగా ఒత్తిడికి గురైతే అది మీ ప్రాణానికే ప్రమాదకరం. ఈ నేపథ్యంలో ఒత్తిడి తగ్గించేందుకు అవసమైన విధానాలను తప్పకుండా పాటించండి. యోగా, ధ్యానం వంటివి చేయడం వల్ల ఒత్తిడి నుంచి ఉపశమనం పొందొచ్చు. మనలో వచ్చే కొవ్వు గడ్డలు, వివిధ వ్యాధుల గురించి తెలియపరిచారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి హెల్త్ చెకప్ చేయించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కే సురేష్ మరియు చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కె లక్ష్మిపతి గౌడ్, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి , బాలాజీ రావు, పావని, నరడింహారావు మరియు హాస్పిటల్ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా ఆస్పత్రిని ఆకస్మికగా తనిఖీ చేసిన

## - జిల్లా కలెక్టర్.. కోయ శ్రీ హర్ష

- రెండు గంటల పాటు అన్ని వార్డుల పరిశీలన.
- రక్త పరీక్షలకు బయట ల్యాబ్ కు పంపడంపై ఆగ్రహం.
- రోగులతో దురుసుగా వ్యవహరించవద్దని ఆదేశం.
- డాక్టర్ల పనితీరుపై తీవ్ర ఆగ్రహం



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆదివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. దాదాపు రెండు గంటల పాటు కలెక్టర్ ఆసుపత్రిలోని అన్ని వార్డులను కలియ తిరిగి పరిశీలించారు. ముందుగా ఆస్పత్రి పై అంతస్తు భవనంలో కొత్తగా ఏర్పాటు చేసిన వార్డును పరిశీలించి వర్షం వస్తే వార్డు లోపలికి వర్షపు నీరు వస్తుందా లేదా అని సూపరింటెండెంట్ డాక్టర్ రంజిత్ కుమార్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ మెటర్నటి వార్డు, ఆపరేషన్ థియేటర్, సీ సెక్షన్ వార్డు, ఆర్థోపెడిక్, సర్జికల్ వార్డు, జీ వార్డు, జనరల్ వార్డును పరిశీలించారు. ఆర్థోపెడిక్ వార్డులో ఉన్న ఐదు మంది పేషెంట్లలో ముగ్గురు పేషంట్ల రక్త పరీక్షలను ప్రైవేట్ ల్యాబ్ కు పంపించి చేయించినట్లు ఆ పేషంట్ల కే – సీట్లను చూసి గుర్తించిన కలెక్టర్ ఆసుపత్రిలో రక్త పరీక్షలు చేయించకుండా ప్రైవేట్ ల్యాబ్ కు ఎందుకు పంపించారని అక్కడ ఉన్న నర్సులను ప్రశ్నించారు. ప్రైవేట్ ల్యాబ్ లో రక్త పరీక్షలకు ఎంత మేర ఖర్చు అయ్యానని పేషంట్లను అడిగి తెలుసుకున్నారు. ఆర్థోపెడిక్ విభాగాన్ని ఎవరు పర్యవేక్షిస్తున్నారని ప్రైవేట్ ల్యాబ్ కు రక్త పరీక్షల కోసం ఎందుకు రెఫర్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోసారి ఇది పునరావృతం కారాదని అక్కడి నర్సులను హెచ్చరించారు. ఇక సర్జికల్ వార్డులో నర్వ కు చెందిన ఓ తల్లి తన కొడుకును అపరేషన్ కోసం తీసుకురావడంపై కలెక్టర్ ఆరా తీశారు. వనపర్తి ఆసుపత్రి దగ్గరగానే ఉన్నా ఇక్కడికి ఎలా వచ్చారని అడిగి తెలుసుకున్నారు. ప్రతీ వార్డులో చికిత్స పొందుతున్న రోగుల కే – షీట్లను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు. రోగుల వద్ద దురుసుగా మాట్లాడవద్దని నర్సులకు సూచించారు. ఆయా వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులకు అల్పాహారం, మధ్యాహ్నం, రాత్రి భోజనం పంపిణీ చేస్తున్నారా లేదా అని నేరుగా వార్డులలో చిక్సిత పొందుతున్న రోగులనే అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆసుపత్రి డైట్ రూం కి వెళ్లి అక్కడున్న మెనూ ను పరిశీలించి మెనూ ప్రకారం అరటిపండు ఎందుకు ఇవ్వలేదని నిర్వాహకులను ప్రశ్నించారు. మెనూ ప్రకారం ఇవ్వకపోతే నిర్వాహకులకు ఇచ్చే అమౌంట్ లో కట్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఆ తర్వాత ఆసుపత్రి అవరణలో మరుగుదొడ్లు, స్నానపు గదులు వినియోగంలో ఉన్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విశ్రాంతి భవనంలో రోగుల బ%శీ%దువులకు నీటి వసతి, అదనంగా ఫ్యాన్లను అమర్చాలని సూపర్డెంట్ కు చెప్పారు. చివరగా ఆసుపత్రి అవరణలో ఉన్న తాగునీటి ట్యాంకును పరిశీలించారు. నీటి సరఫరా సరిగ్గా లేకపోవడం, ఆసుపత్రిలో పవర్ బోరు ద్వారా ఉప్పు నీరు వస్తుందని తెలుసుకున్న కలెక్టర్ ఆస్పత్రి ఆవరణలో ఆర్ఓబి ప్లాంట్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు చేయాలని సూపర్డెంట్ రంజిత్ కుమార్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఎం ఓ డాక్టర్ పావని, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నికలో

## - అధికార కాంగ్రెస్, బిఆర్ఎస్ అనైతిక రాజకీయాలు

## - బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** గత నాలుగు మాసాలుగా చైర్మన్, వైస్ చైర్మన్ మార్పు విషయంలో జుగుప్సాకరమైన రీతిలో కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీల అనైతిక రాజకీయాలను పట్టణ ప్రజలు అసహ్యించుకుంటున్నారని బిజెపి జిల్లా అధ్యక్షులు డి. నారాయణ అన్నారు. ఆదివారం బిజెపి జిల్లా కార్యాలయంలో జిల్లా అధికార ప్రతినిధి జిల్లా మీడియా ఇంచార్జ్ పెద్దిరాజు ఆధ్వర్యంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ , వైస్ చైర్మన్ ఎన్నికకై టిఆర్ఎస్ కాంగ్రెస్ కుమ్మక్కై రాజకీయాలు , రోడ్ల విస్తరణ పై పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... బిఆర్ఎస్ చైర్మన్ , వైస్ చైర్మన్ హయాంలో అవినీతి జరిగిందని పదేపదే ఆరోపణలు, ఆందోళనలు చేసిన కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా బిఆర్ఎస్ కౌన్సిలర్లను పార్టీలో చేర్చుకొని చైర్మన్ , వైస్ చైర్మన్ గా ఎన్నిక చేయడంలో అంతర్యం ఏమిటని బీఆర్ఎస్ చేసిన అక్రమాలలో కాంగ్రెస్ పార్టీకి కూడా భాగస్వామ్యం ఉందని దానిలో భాగంగానే ఇరు పార్టీలు కుమ్మక్కై రాజకీయాలు టిఆర్ఎస్ కౌన్సిలర్లను చైర్మన్ , వైస్ చైర్మన్ గా ఎన్నికలు ఏర్పాటు చేశారని ఆరోపించారు. బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మున్నూరు రవీందర్ మాట్లాడుతూ..... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వనపర్తి పట్టణాన్ని అభివృద్ధిలో పరిగెత్తిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే మేఘారెడ్డి, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా. జిన్నారెడ్డి వనపర్తి పట్టణంలో అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్ల విస్తరణ మూలన పడేశారని పట్టణ అభివృద్ధిని పక్కకు నెట్టేసి అధికారం కోసం ఎమ్మెల్యే వర్గం, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడి వర్గం ప్రతిపక్ష పార్టీ కౌన్సిలర్లను, సర్పంచ్లను ,ఎంపీటీసీలను చేర్చుకోవడం పైన ధ్యాస పెట్టారని, కౌన్సిలర్లకు, ప్రజాప్రతినిధులకు పార్టీ మారే స్వేచ్ఛ ఉంటుందని కానీ పార్టీ మారిన సమయంలోనే పార్టీ ద్వారా వచ్చిన పదవికి కూడా రాజీనామా చేయాలని కానీ వనపర్తి మున్సిపాలిటీలో అధికారం కోసం అనైతిక చర్యలకు పాల్పడ్డ బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను అనర్హులుగా ప్రకటించి పాలక వర్గాన్ని రద్దు పరచాలని, ఇప్పటికైనా వనపర్తి రోడ్ల విస్తరణపై దృష్టి సారించి వెంటనే పనులు ప్రారంభించాలని రోడ్ల విస్తరణ బాధితులకు ప్రభుత్వ నిబంధన ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వం స్పందించకపోతే భారతీయ జనతా పార్టీ వనపర్తి జిల్లా పార్టీ తరపున ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేయనున్నామని పేర్కొన్నారు.ఈ సమావేశంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రామన్న గారి వెంకటేశ్వర రెడ్డి, పి.విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా కార్యదర్శి చిత్తారి ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు బచ్చు రాము, మండల అధ్యక్షులు నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో రెచ్చిపోతున్న రియల్ మాఫియా.....

- అక్రమ వెంచర్ల చర్యలపై అధికారులు విఫలం.....
- తూతూ మంత్రంగా వెంచర్ల పరిశీలన....
- అక్రమ వెంచర్లని తెలిసిన దాటవేసే ప్రయత్నం....
- రియాల్టర్ల కు పరోక్షంగా సహకరించారన్న ఆరోపణలు....



కల్వకుర్తి మేజర్ న్యూస్ : అక్రమ వెంచర్ల ఏర్పాటు, అమాయక ప్రజలను మోసం చేస్తూ ధనార్జనే ధ్యేయంగా కొందరు రియల్ వ్యాపారులు చేస్తున్న ఆగడాలు కల్వకుర్తిలో అంతా ఇంత కాదని చెప్పవచ్చు. కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర శివారులో గల సర్వేనెంబర్ 342, 343, 344, 345, 346 లో ఏర్పాటు చేసిన సింగపూర్ కాలనీ 20 ఎకరాల వెంచర్ లో అక్రమ వెంచర్ అని ఆరోపణలు రావడంతో ఎంపీ ఓ దేవేందర్, పంచాయతీ కార్యదర్శి మల్లేష్ వెంచర్ ను సందర్శించి జిపికి రావలసిన 10 శాతం భూమిని గుర్తించిన విషయం తెలిసిందే, గుర్తించిన భూమికి ఎలాంటి హద్దులు ఏర్పాటు చేయకపోవడం గమనార్హం, తూతు మంత్రంగా పరిశీలన చేసి చేతులు దులుపుకున్నారు, ఒకే వెంచర్ కు రెండు లేఅవుట్ల ను గుర్తించిన అధికారులు, రెండు లేఅవుట్లు ఏ విధంగా ఉంటాయన్న విషయాన్ని అధికారులు ఇప్పటివరకు తేల్చలేకపోవడం శోచనీయం, అదే వెంచర్ లో బై నెంబర్ల పంచాయతీ కలకలం రేపు తుంది, ఆ వెంచర్లో రిజిస్ట్రేషన్లు కావడం లేదని ఆరోపణలు వస్తున్నాయి, ఆ వెంచర్ అక్రమ వెంచరా, సక్రమ వెంచరా తేల్చాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నది, అమాయక ప్రజలు పైసా పైసా కూడా పెట్టి అందులో ప్లాట్లు కొని రిజిస్ట్రేషన్లు కాక నానా ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిందే, ఈ విషయంపై ఎంపిఓను వివరణ అడగగా ఒకరిపై ఒకరు చెప్పుకుంటూ దాటవేసే ప్రయత్నం చేస్తున్నారు, పంచాయతీ కార్యదర్శి కి చెప్పాను, రాళ్లను తొలగిస్తారని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు, పై అధికారి ఆదేశాలు పంచాయతీ కార్యదర్శి పాటించకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది, అదేవిధంగా కురుమిద్ద శివారులో గల సర్వేనెంబర్ 33, 34, 35, 36, 37 లో వంద ఎకరాల్లో ఏర్పాటు చేసిన సింగపూర్ వెంచర్ లో జిపికి ఇవ్వాల్సిన 10 శాతం భూమిని మాయం చేశారన్న ఆరోపణలు ఉన్నాయి, గత సర్పంచ్ పై 20 ప్లాట్లు ఉన్నాయని ఆ గ్రామ ప్రజల ఆరోపణలు ఉన్నాయి, అధికారులు తేల్చాల్సి ఉంది, ప్రభుత్వ ఆస్తులను కాపాడే అధికారులే నిర్లక్ష్యం చేస్తే మరి ఎవరు కాపాడుతారని ప్రజలు చర్చించుకుంటున్నారు, అదేవిధంగా కురుమిద్ద శివారులో గల సర్వేనెంబర్ 25, 26, 27 లో 30 ఎకరాల్లో ఏర్పాటు చేసిన వెంచర్ లో స్కీముల ద్వారా ప్లాట్లను విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు, ఆ వెంచర్ ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేయడంతో గతంలో ప్లాట్ల రాళ్ళను తొలగించిన విషయం తెలిసిందే, అనుమతులు లేని అక్రమ వెంచర్ కు ప్రజల నుండి స్కీం ద్వారా డబ్బులు వసూలు చేయడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు, ప్లాట్లు రిజిస్ట్రేషన్ కావన్న విషయం అమాయక ప్రజలకు తెలవక మోసపోతున్నారు, అక్రమ వెంచర్లని అధికారుల దృష్టికి వచ్చినప్పటికీ చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారనే విమర్శలు వస్తున్నాయి, అధికారులు పరోక్షంగా సహకరిస్తున్నారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అక్రమ వెంచర్ల పై ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.



**ప్రతి వెంచర్ ను పరిశీలిస్తాం... డిఎల్పిఓ శ్యాంసుందర్....** కల్వకుర్తి మండల పరిధిలో ఉన్న ప్రతి వెంచర్ ను పరిశీలిస్తామని డి ఎల్ పి ఓ శ్యాంసుందర్ తెలిపారు. గత కొన్ని రోజుల నుండి సూర్య దినపత్రికలో ప్రచురిస్తున్న వార్త కథనాలను చూస్తున్నానని, వెంచర్లను సందర్శించి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు, అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తే సహించేది లేదని చర్యలు తప్పవని హెచ్చరించారు. అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్లలో ప్రజలు కొనుగోలు చేయొద్దని తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన

**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలపై జిల్లా కేంద్రంలోని టీచర్స్ కాలనీలో బిజెపి నాయకులు కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించారు. బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చురామ్ ఆధ్వర్యంలో టీచర్స్ కాలనీలో ప్రతి ఇంటింటికి తిరుగుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మరోసారి గెలిపించేందుకు బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ కు ఓటు వేయాలని వారు కోరారు. బచ్చు రామ్ మాట్లాడుతూ.... ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవినీతి లేని రాజకీయాలు చేశారని ఆయన కొనియాడారు. ప్రపంచమంతా గర్వపడేలా దేశ అభివృద్ధిని ఒక స్థాయికి తీసుకెళ్లారని ఆయన తెలిపారు. మోడీ మూడోసారి ప్రధానమంత్రి అయ్యేందుకు దేశ ప్రజలంతా ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, మహిళా మోర్చా నాయకురాలు పద్మమ్మ, పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ ,బసవరాజు తదితరులు పాల్గొన్నారు.





# సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కీసర ఎంపీపీ ఇందిరా లక్ష్మీ నారాయణ



కీసర,మేజర్ న్యూస్:తెలంగాణ ఉద్యమ గులాబీ పార్టీకి గడ్డుకాలం నడుస్తునట్లే కనిపిస్తుంది. గులాబీ పార్టీలోని ముఖ్య నేతలు, ప్రజాప్రతినిదులు ఒక్కొక్కరుగా పార్టీని వీడుతున్నారు. నిన్నమొన్నటి వరకు కారు పార్టీలో చురుకుగా ఉన్న నేతలు, కార్యకర్తలు ఆ పార్టీకి బై బై చెప్పి అధికార కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిపోతున్నారు. మేడ్చల్ నియోజకవర్గ పరిధిలో గులాబీ నేత మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి చేసిన కార్పొరేట్ రాజకీయాలకు చెక్ పెట్టె దిశగా కాంగ్రెస్ ముఖ్య నేతలు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్ రెడ్డి, టిపిసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ వేసిన రాజకీయ మార్పు పాచికలకు నియోజకవర్గములోని మండలాల వారిగా ఒక్కొక్కరు కాంగ్రెస్ పార్టీకి ఆకర్షితులవుతున్నారు.

**కాంగ్రెస్ గూటికి కీసర ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ గౌడ్**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో టీపీసీసీ ఉపాధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి సూచనల మేరకు కీసర మండల ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ గౌడ్ తన అనుచర బృందంతో కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. గత వారం క్రితం ఎంపీపీ నివాసంలో కాంగ్రెస్ ముఖ్య నేతల సమావేశం జరిగింది. పార్టీలో చేరికపై అల్పాహారంలో భాగంగా ఎంపీపీతో చర్చించారు. చర్చలు సఫలం కావడంతో వారు కారు పార్టీకి వదులుతానని ఆరోజే హామీ ఇచ్చారు. ఈమేరకు ఇచ్చిన మాటకు కట్టుబడి పెద్ద ఎత్తున కీసర మండల ఎంపీపీ కాంగ్రెస్ గూటికి చేరారు. మండల నిధుల కోసం ఓ మహిళ ఎంపీపీ మలారపు ఇందిరా లక్ష్మీ నారాయణ ఉంది అధికార పార్టీలో ఎంత పోరాటం చేసిన విషయం తెలిసిందే. కాంగ్రెస్ పార్టీలో కీసర ఎంపీపీ చేరిక ఇందుకు రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పాత్ర కీలకమైనదని చెపుకోవచ్చు. కార్యక్రమంలో కీసర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కోలా కృష్ణ యాదవ్, నాయకులు శివలింగాల శ్రీనివాస్ గౌడ్, ఈ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన చౌదరిగూడ బిఆర్ఎస్ నాయకులు



ఘట్కేసర్, మేజర్ న్యూస్(ఏప్రిల్, 07):మండలంలోని చౌదరిగూడగ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చౌదరిగూడమాజీ సర్పంచ్ దంపతులు బైరు రమాదేవి రాములు గౌడ్, ఎంపీటీసీ పులికంటి భాస్కర్ రెడ్డి, గ్రామ బిఆర్ఎస్ ఉపాధ్యక్షుడు ఉపాధ్యక్షుడు గుర్రాల పార్థివ రెడ్డి, నాయకులు ఎనుతుల నాగేష్, శ్రీరాములు గౌడ్ విగ్నేష్ గౌడ్ బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరారు. ఈ మేరకు వారు మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ సారధ్యంలో నగరానికి వెళ్లి సీఎం సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు.





# కాంగ్రెస్ వాగ్దానాలను ప్రజలు నమ్మడం లేదు

- బీఆర్ఎస్ ప్రజల్లో పూర్తిగా విశ్వాసం కోల్పోయింది
- ఎంపి ఎన్నికల్లో కాంగ్రెస్,బీజేపీ మధ్య పోటీ
- గెలుపు మాత్రం బీజేపీదే
- బీజె పీ చేవెళ్ల ఎంపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి
- ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా వికారాబాద్ మండలంలో పర్యటించిన కొండా



వికారాబాద్,మేజర్‌న్యూస్(ఏప్రిల్07):అటు రాష్టంలో ఇటు దేశంలోనూ కాంగ్రెస్ పార్టీని ప్రజలు నమ్మడం లేదని మాజీ ఎంపీ బీజేపీ చేవెళ్ల లోక్ సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు.ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా ఆదివారం ఆయన వికారాబాద్ మండలం పీలారం, రాళ్లచిట్టంపల్లి, ద్యాచారం,గొట్టిముక్ల, కామారెడ్డిగూడ, పాతూర్,సిద్దులూరు గ్రామల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన గ్రామాల్లోని ప్రజల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తు పేరుతో ప్రజలను చెంప దెబ్బలు కొట్టేదని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల పేరు చెప్పి తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందన్నారు. 2 లక్షల వరకు రుణమాఫీ చేస్తామన్న కాంగ్రెస్ నాయకులు రెండు పైసలు కూడా మాఫీ చేయలేకపోయారని అన్నారు.నిరుద్యోగ భృతి ఇవ్వకుండా యువకులను మోసం చేశారన్నారు. ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా గ్రామాల్లోకి వెళ్లిన తనను నిరుపేద వృద్ధులు ఎదురు వచ్చి పెన్షన్ పెంచలేదని వాపోతున్నట్లు చెప్పారు.అటు కరెంటు ఇటు నీళ్లు సమస్య రోజురోజుకూ పెరిగిపోతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని ఆయన ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం చేతిలో చిల్లిగవ్వ కూడా లేదన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో వికారాబాద్ జిల్లాలో గ్రామాలకు రోడ్లు వేయిస్తున్నారన్నారు.మే 13న జరగనున్న ఎన్నికల్లో కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు వివేకానందరెడ్డి, బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, బూత్ కన్వీనర్లు, బిజెపి నాయకులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

## గూడూరు నారాయణరెడ్డికి ఎమ్మెల్యే, వివిధ పార్టీల నేతల నివాళి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 07): కడ్తాల్ మండల కేంద్రానికి చెందిన ఎంపిటిసి ల ఫోరమ్ జిల్లా గౌరవాధ్యక్షులు, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, గూడూరు రవీందర్‌రెడ్డిల తండ్రి గూడూరు నారాయణరెడ్డి గతనెల 27న మృతిచెందారు. ఈ మేరకు ఆదివారం స్థానిక గూడూరు కేశవరెడ్డి గార్డెన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, రాష్ట్ర కార్యదర్శి సూధిని రాంరెడ్డి, ఆమనగల్లు మాజీ జడ్‌పిటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, మండల కోఆప్షన్ సభ్యులు ఎం.డి జహంగీర్‌బాబా, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మరెడ్డి, ఎంపిటిసిల ఫోరమ్ జిల్లా ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ మాడ్గుల మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె పవన్‌కుమార్‌రెడ్డి, కలకొండ జడ్‌పిహెచ్‌ఎస్ ప్రధానోపాధ్యాయులు కసిరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, కల్వకుర్తి నియోజకవర్గంలోని కడ్తాల్, ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల మండలాలకు చెందిన కాంగ్రెస్, వివిధ పార్టీల నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు

- ముడిమ్యాల సొసైటి చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



నాయకులను సన్మానిస్తున్న ముస్లీం సోదరులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 7) :మత సామరస్యానికి ప్రతీకగా ఇఫ్తార్ విందు అని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ఆదివారం ముడిమ్యాల పీఏసీఎస్ చైర్మెన్ గోనె ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ముస్లీం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పండుగలు కులమతాలకు అతీతంగా జరుపుకోవాలని సూచించారు. ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకంగా నిలుస్తాయన్నారు. హిందు, ముస్లిం సోదరభావానికి ప్రతీక ఇఫ్తార్‌విందులన్నారు. ఉపవాస దీక్ష ముగించిన ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇవ్వడం గొప్ప పుణ్యకార్యమన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, ఓబీసీసెల్ మండల అధ్యక్షులు సూర్యాపేట శ్రీనివాస్‌గౌడ్, మాజీ సర్పంచులు మధుసూదన్‌గుప్తా, గోపాల్‌రెడ్డి, పడాల ప్రభాకర్, చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, మాజీ వార్డు సభ్యులు మల్లారెడ్డి, నాయకులు పడాల రాములు, వెంకట్‌రెడ్డి, అత్తిల్లి రవీందర్, మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



ఇఫ్తార్ విందులో పాల్గొన్న నాయకులు

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జిగా కోంకి రమేష్

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన కొంకి రమేష్ ను లోకసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఇన్చార్జిగా నియమించినట్లు రమేష్ తెలిపారు ప్రస్తుతం వనపర్తి జిల్లా ఎస్సీ సెల్ ఆర్టిఐ చైర్మన్ గా పనిచేస్తున్నారు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శా ట్ చైర్మన్ శివసేన రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఆర్టిఐ చైర్మన్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు లోకసభ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి డెలిపే లక్ష్యంగా పనిచేస్తానని తెలిపారు.

## బాధితకుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రానికి చెందిన సౌడమోని ఎల్లయ్య (50) అనారోగ్యంతో మృతి చెందడంతో ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో స్పందించి మానవతా దృక్పథంతోఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివన్న ఉపాధ్యక్షుడు నాగ శేషు యాదవ్ యూత్ అధ్యక్షుడు ఎండి బాల పిరు చంద్రశేఖర్ మేస్త్రి బాలయ్య వార్డు సభ్యుడు వెంకటయ్య ఉప్పరి యాదగిరి మెకానిక్ శంకర్ మేస్త్రి శివ కొంకలి కృష్ణయ్య తెలుగు బాలయ్య సుద్దుల కృష్ణయ్య సుద్దుల రమేష్ కే తిరుపతి రాములు నాగరాజు శివాలు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ ఆర్థిక సహాయం

**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రం చెందిన సౌడమోని ఎల్లయ్య (50) అనారోగ్యంతో మృతి చెందిన తో ఆ కుటుంబానికి ఏఐపీసీ స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి ఆదేశాలతో ఆర్థిక సహాయాన్ని కాంగ్రెస్ నాయకులు అందజేసి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ కొంకి వెంకటేష్ మండల బీసీ సెల్ అధ్యక్షులు దేవరాజు యాదవ్ యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్ ఉప్పరి యాదగిరి పుల్లా యాదవ్ హెూటల్ శీను టైలర్ కుమార్ మేస్త్రి శ్రీను నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేయండి...
## సిడబ్ల్యుసి సభ్యులు వంశీ చంద్ రెడ్డి దృష్టికీ తీసుకెళ్లిన ...
## జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ స్టేట్ తెలంగాణ బాలానగర్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్...



**బాలానగర్ మేజర్ న్యూస్ :** ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిస్వార్థంతో ప్రజల పక్షాన ఉంటూ... జర్నలిస్టులు పని చేస్తున్నారని, ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజలకు ఉపయోగకరమైన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళుతున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికై కృషి చేయాలని జర్నలిస్ట్ యూనియన్ ఆఫ్ స్టేట్ తెలంగాణ బాలానగర్ మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు. ఆదివారం రాజాపూర్ మండల కేంద్రంలోని షా గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం అనంతరం భోజన సమయంలో మీడియా మిత్రులతో ఏర్పాటు చేసిన చిట్ చాట్ కార్యక్రమంలో సిడబ్ల్యుసి సభ్యులు చల్లా వంశీ చంద్ రెడ్డి దృష్టికి లక్ష్మణ్ నాయక్ పలు సమస్యలు తీసుకువెళ్లారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు, కార్యకర్తలు తమ పేర్లను దినపత్రికల్లో రాయడం లేదని పాత్రికేయులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు లక్ష్మణ్ నాయక్ వంశీ చంద్ రెడ్డి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి , దృష్టికి తీసుకువెళ్లారు. ఈ విషయమై స్పందించిన వంశీ చంద్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వారితో మాట్లాడతామని, తిరిగి ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా చూస్తామని పాత్రికేయులను పత్రికలను గౌరవించ వలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు.

# విదేశీ సాంప్రదాయాన్ని విడనాడాలి

**- మన సాంప్రదాయాన్ని మనమే కాపాడుకోవాలి లిజ్ఞానవికాస భారతి వ్యవస్థాపక అధ్యక్షులు గన్నోజు మధుసూదన బ్రహ్మచారి**



**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్ :** విదేశీ సాంప్రదాయ ను పక్కన పెట్టిమన సాంప్రదాయాని కాపాడాలని గన్నోజు మధుసూదనబ్రహ్మచారి పిలుపు నిచ్చారు. ఉద్భోదించారు ఆదివారంఉదయం నాగర్ కర్నూల్ లోని జ్ఞాన సరస్వతి ఆలయంలోని జ్ఞానేశ్వర అరక్షిత బాలుర ఆశ్రమ పాఠశాలలో ఉగాది పండుగ సందర్భంగా సాంప్రదాయ దుస్తుల వితరణ కార్యక్రమంలో పాల్గొని నేటి ఆధునిక కాలంలో సాంప్రదాయ విలువలు పాటించడం అరుదుగా కనిపిస్తుంది కానీ సాంప్రదాయ విలువలు పాటిస్తున్న కుటుంబాలు జీవితాలు చూస్తే ఎంతో ఆనందమయంగా ఆహ్లాదంగా ఉంటాయి రోజురోజుకు మన సాంప్రదాయాలను పక్కనపెట్టి విదేశీ సంప్రదాయాలను భుజానికి ఎత్తుకొని ప్రచారం చేస్తున్నాం ఇది సరైనది కాదు ముఖ్యంగా చిన్నతనం నుంచే సాంప్రదాయ విలువలు పాటించే విధంగా పెద్దవారు ప్రవర్తించాలని ఈ కార్యక్రమాన్ని తన పవిత్ర ద్రవ్యం చేత నడిపించినటువంటి కంచర్ల ఆనంద్ గారి దాతృత్వాన్ని కొనియాడారు అదేవిధంగా కంచర్ల ఆనంద్ గారిని జ్ఞాన వికాస భారతి అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసులు గారు ఆశ్రమ నిర్వాహకులు దొడ్ల నారాయణరెడ్డి గారు జ్ఞానేశ్వర ఆశ్రమ ట్రస్ట్ కన్వీనర్ ఆకార విశ్వనాథం గారు ప్రధాన కార్యదర్శి బాలస్వామి గారు జ్ఞాన వికాస్ భారతి సంస్థ ఉపాధ్యక్షఉలు సోమ ప్రగతి ప్రచార కార్యదర్శి సురేందర్ %తీ% పంచాయతీ కార్యదర్శులు జయవర్ధన చెన్నయ్య పర్వతాలు పరమేశ్వర్ కోశాధికారి విమల మరియు సుధాకర్ లెక్చరర్ గారు నిరంజన్ ఏపీఎం ఘనంగా శాలువామేమంటూ తో సత్కరించారు తదనంతరం శ్వేత సాయి లక్ష్మి రాధిక పండ్లు స్వీట్స్ పంచారు కాగా ప్రధాన కార్యదర్శి సుధారాణి వందన సమర్పణ కావించారు.

## పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ నిషేధానికి ప్రతి ఒక్కరు ప్రాముఖ్యత ఇవ్వాలి

**- తెలంగాణ రాష్ట్ర గ్రామ భారతి అధ్యక్షురాలు సూర్య కళ**



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** పర్యావరణ పరిరక్షణకు, ప్లాస్టిక్ నిషేధానికి, పేరటి తోటల పెంపకానికి ప్రతి ఒక్కరు ప్రాముఖ్యత ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర గ్రామ భారతి అధ్యక్షురాలు సూర్య కళ అన్నారు. వనపర్తి జిల్లా గ్రామ భారతి, పర్యావరణ పరిరక్షణ సమితి పాలమూరు విభాగ్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం వనపర్తి పట్టణంలోని అనూస్ అకాడమీ హాల్ లో హరిత ఘర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..... అందరూ , ప్లాస్టిక్ నిషేధాన్ని ప్రతి ఒక్కరూ పాటించి తప్పనిసరిగా ఆచరించాలని అన్నారు. వాననీటి సంరక్షణ ఆవశ్యకతను వివరించారు. అలాగే సోలార్ పవర్ ను వినియోగించుకునే విధానం , నీటిని నిలువ చేసుకునే పద్ధతుల గురించి తెలుసుకొని పొదుపుగా నీటిని వాడుకోవాలని అన్నారు. ఇంట్లో వ్యర్థాలతో సేంద్రియ ఎరువు తయారు చేసుకునే అవకాశం ఉందన్నారు. నిత్య జీవితంలో ప్లాస్టిక్ నిషేధం కోసం ఎలా జాగ్రత్తలు తీసుకోవాలో, పర్యావరణాన్ని ఎలా పరిరక్షించుకోవాలో సోదాహరణంగా వివరించారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ సమితి పాలమూరు విభాగ్ ప్రముఖ్ శ్రీనివాస్,రవి సాగర్, భాస్కర్ లు ప్రసంగించారు. పర్యావరణ పరిరక్షకులు సురేష్ గుప్త బట్టతో తయారుచేసిన సంచులను బహుకరించారు. అందరూ కలిసి పర్యావరణాన్ని పరిరక్షిస్తామని, వాన నీటిని సంరక్షిస్తామని, భూ సుపోసన కోసం కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షకులు సురేష్ గుప్త గ్రామ భారతి వనపర్తి జిల్లా అధ్యక్షులు బాలస్వామి మల్యాల, గ్రామ సహాయ వ్యవసాయ సంచాలకులు హుస్సేన్ బాబు, పర్యావరణ పరిరక్షకులు సురేష్ గుప్త, పర్యావరణ పరిరక్షణ సమితి పాలమూరు విభాగ ప్రముఖ్ శ్రీనివాస్, పరవస్తు క్రియేటివ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మధుకర్ స్వామి, అనూష అకాడమీ వ్యవస్థాపకురాలు అరుణ, హుస్సేన్ బాబు లతో పాటు విద్యార్థినీ విద్యార్థులు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## ఒక్కప్పుడు స్వచ్ఛతకు మరు పేరు భారం బావి అలాంటిది నేడు చెత్త చెదారం తో నిండిపోయింది

**- అధికారులు పట్టించుకోరా?**





నారాయణ పేట టౌన్ మేజర్ న్యూస్ : నారాయణ పెట్ జిల్లా కేంద్రంలో పురాతన చరిత్ర కలిగిన బారం బావి మన్‌కీ బాత్‌లో ప్రధాని మోదీ ప్రశంసలతో మెచ్చిన బావి ఒకప్పుడు పేట ప్రజలకు ఎంతో మంది కి దాహార్తి తీర్చిన బావి నేడు నిరాదరణకు గురైంది. చెత్తాచెదారం పేరుకుపోయింది. గత కలెక్టర్ చొరవతో ఇక్కడే ఘనంగా బతుకమ్మ సంబరాలు జరిపించారు. బతుకమ్మ వేడుకలకు వేదికవడమే కాకుండా మన్‌కీబాత్‌లో ప్రధానమంత్రి మోదీ నోట కీర్తించేవరకూ వెళ్లింది.జిల్లా కేంద్రంలోని పురాతనమైన బారంబావి గురించి తెలుసుకున్న గత కలెక్టర్ దాసరి హరిచందన బావిని పునరుద్ధరించి భావితరాలకు అందించాలని సంకల్పించి. ఓ స్వచ్ఛంద సంస్థ సహకారంతో పరిశుభ్రత చర్యలు చేపట్టారు. బావిలో మెట్లకు మరమ్మతు చేయించి చుట్టూ పెరిగిన కంపచెట్లు, పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించారు. బావిలో పూడికను తీయించడంతో ఊటనీరు చేరి జలకళ సంతరించుకుంది. విద్యుత్ కాంతులతో నింపి గతంలో బతుకమ్మను ఇక్కడే కనులపండువగా జరుపుకున్నారు. కానీ గత కలెక్టర్ ఇక్కడ నుండి వెళ్లి పోయాక ఒక్క అధికారి కూడా ఇటు పక్కన కన్నేతి చూడటం లేదు. బావిని పట్టించుకొనే నాథుడే లేడు నేడు బావి పరిస్తితి మళ్ళీ యధాస్థితికి చేరింది. బావి లో చెత్త చెదారం చేరి నీళ్ళు దుర్గంధభరితంగా తయారైంది. బావి చుట్టూ మందు బాటిళ్ల తో నిండి సాయంత్రం పూట మందు బాబులకు అడ్డ గా మారింది. రాబోవు రోజుల కనీసం బతుకమ్మ పండగ వరకైనా అధికారులు పాలకులు చోరవ చూపి బారం భావికి శుభ్రత పాటించలని పట్టణ ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలి



**పాలమూరు మేజర్ న్యూస్ :** సమాజంలో ప్రతిఒక్కరికీ సేవాగుణం కలిగి ఉండాలని ప్రముఖ వ్యాపారవేత్త, సీనియర్ సిటిజన్ ఫోరం గౌరవాధ్యక్షుడు అక్కినేని నారాయణరావు అన్నారు.పట్టణంలోని వివేకానంద విద్యానికేతన్ విశ్రాంత ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో స్థానిక రాజేంద్రనగర్ ప్రధాన రహదారి పై ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు.అనంతరం సంఘం అధ్యక్షుడు వినయ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఏడాది ఏప్రిల్ 1 నుండే ఎండలు భగభగ మండుతున్న నేపథ్యంలో,మంచినీటి ఎద్దడి ఏర్పడినందుకు,పాదచారులు,సమీప చిరువ్యాపారుల దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ముందు ముందు మజ్జిగ, అంబలిని కూడా అందుబాటులో ఉండేటట్లు చూస్తామన్నారు.కార్యక్రమంలో రిటైర్డు ప్రధానోపాధ్యాయుడు రత్నాకర్ రెడ్డి, నీలం రెడ్డి, నాగరాజు, శ్రీనివాస్, అంజద్, నజీర్, కిషోర్, విష్ణు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
నాగర్‌కర్నూల్ జిల్లా : నాగర్‌కర్నూల్ టౌన్, అచ్చంపేట, టౌన్, రూరల్, చారగొండ, బల్మూర్, అమ్రాబాద్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, పెద్దకొత్తపల్లి, కోడేరు, తాడూరు, పదర, ఉప్పునుంతల
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
9059897456,
9440126456